ప్రజాశక్తి
శుక్రవారం 20 జూన్, 2025
5
శ్రీకాకుళం

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

గ్రేస్

శ్రీకాకుళం సిటీ: జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 6, 7, 8, 9 తరగతుల్లో మిగుల సీట్లకు ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గురుకుల సమన్వయకర్త గ్రేస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీ నుంచి జిల్లాలోని ఎనిమిది పాఠశాలల్లో దరఖాస్తులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు బాలురు దుప్పలవలస, బాలికలు ఎచ్చెర్ల గురుకులాల్లో ఈనెల 25న ఉదయం 10 గంటలకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9701736862, 9000314209 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

జిల్లాలో గ్రూపుల పోరు భయంకరం

- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని బహిష్కరించండి
- వారానికి కనీసం ఒక కార్యక్రమం చేపట్టాలి
- పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో చాలా భయంకరంగా గ్రూపుల పోరు ఉందని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. జిల్లా పర్యటన వచ్చిన ఆమె శ్రీకాకుళం నగరంలోని స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పిసిసి అధ్యక్షురాలిగా ఉన్న తనపైనే బురద జల్లేందుకు జిల్లాకు చెందిన కొందరు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. పిసిసి అధ్యక్ష పదవి ఒక ముళ్ల కిరీటమని, తానేమీ పదవుల కోసం రాలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమీ బాగాలేనప్పుడే తన తండ్రి కీ.శే వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీ బాధ్యతలను తీసుకుని అధికారంలో తీసుకొచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి అలానే ఉందని, పిసిసి అధ్యక్షురాలిగా ఉన్న తాను పార్టీని గెలిపించే బాధ్యతను తీసుకుంటానని చెప్పారు. అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఎఐసిసి నియమిస్తే తాను పిసిసి అధ్యక్షురాలిని అయ్యానని, తనను వ్యతిరేకించడమంటే పార్టీ విధానాలను వ్యతిరేకించడమేనన్నారు. అదే విధంగా డిసిసి అధ్యక్షులు అంబటి కృష్ణారావును తాను నియమించానని చెప్పారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని బహిష్కరించాలన్నారు.

రాష్ట్రానికి 11 ఏళ్లుగా బిజెపి ప్రభుత్వం మోసం చేస్తూనే ఉందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్య పెడుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముందన్నారు. ప్రజలకు వాటిని వివరించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా జనాల్లో వెళ్లాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో వారానికి కనీసం ఒక కార్యక్రమం నిర్వహించి ప్రజలతో మమైకం కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు షేర్ టిడిపి, వైసిపి, జనసేనకు మళ్లిందని... ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ తరగతులకు దగ్గరయ్యేలా ప్రయత్నించాలన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి జి.వెంకట త్రినాథరావు మాట్లాడుతూ నియోజకవర్గాల ఇన్‌ఛార్జీల విషయంలో అందరి అభిప్రాయాలను తీసుకునే నియమించామని చెప్పారు. పార్టీలో ఇబ్బందులు ఉంటే చర్చించుకుని పరిష్కరించుకోవాలి తప్ప గ్రూపులు కట్టడం సరికాదన్నారు. డిసిసి అధ్యక్షుడు అంబటి కృష్ణారావు మాట్లాడుతూ పార్టీ సీనియర్లుగా చెప్పుకుంటూ కొందరు సొంత అజెండాతో ముందుకు వెళ్లడం సరికాదన్నారు. జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. అంతకుముందు ఆమె ఏడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కార్యకర్తలు

షర్మిల సమక్షంలోనే వాదులాడుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ఆమెతో కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు.

కాంగ్రెస్ నాయకత్వం తీరుపై అసంతృప్తి

కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీరుపై పార్టీకి చెందిన పలువురు ఇన్‌ఛార్జీలు, నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పిసిసికి, డిసిసికి సమన్వయం లేదని, అదేవిధంగా డిసిసికి, మండల పార్టీకి కమ్యూనికేషన్ సరిగా ఉండటం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలోని నియోజకవర్గ ఇన్‌ఛార్జీల వైఖరితో పార్టీ తిరోగమనంలో వెళ్తోందని చెప్పారు. పార్టీలో అందరినీ కలుపుకొని వెళ్లే పరిస్థితి లేదంటూ కొంతమంది నాయకులు షర్మిల దృష్టికి తీసుకెళ్లారు. పార్టీపై ప్రజల్లో ఆదరణ ఉందని, దాన్ని సరిగా మలుచుకోలేకపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా విజ్ఞాన్ భవన్‌లోని ఓ కార్యాలయ గది గతంలో దగ్ధమైన దాని విషయం ఎవరూ పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. దీనిపై నాయకులు పరస్పరం వాగ్వాదానికి దిగారు.

లాసెట్‌లో మెరిసిన విజయ మణికంఠ

- రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంకు
- 29వ ర్యాంకు సాధించిన కేతన

విజయ మణికంఠ

కేతన

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ, పొందూరు

లాసెట్-2025 ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో పిజి ప్రవేశ పరీక్ష విభాగంలో శ్రీకాకుళం నగరం ఎబిహెచ్‌బి కాలనీకి చెందిన ముత్తా విజయ మణికంఠ మెరిశారు. రెండేళ్ల ఎల్‌ఎల్‌బి ప్రవేశ పరీక్షలో 120 మార్కులకు గానూ 107 మార్కులతో ఆరో ర్యాంకు సాధించాడు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో మూడేళ్ల లా చివరి సెమిస్టర్ పరీక్ష రాశాడు. భవిష్యత్‌లో ఉత్తమ విశ్వవిద్యాలయంలో పిజి పూర్తి చేసి, న్యాయాధికారి పోటీ పరీక్షలపై దృష్టిసారించనున్నట్లు విజయ మణికంఠ తెలిపారు.

పొందూరు మండలంలోని రైల్వేస్టేషన్ ప్రాంతానికి చెందిన తమ్మినైన కేతన లాసెట్‌లో 100 మార్కులు సాధించి 29వ ర్యాంకును కైవసం చేసుకుంది. ఈమె సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీలో బిఎ ఎల్‌ఎల్‌బిని పూర్తి చేశారు. తండ్రి తమ్మినైన గోపాలరావు ఉపాధ్యాయునిగా పనిచేస్తుండగా, తల్లి కమల కుమారి గృహిణి. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విజయ మణికంఠ, కేతనకు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

జిల్లా నుంచి మూడేళ్ల న్యాయవిద్య విభాగంలో లాసెట్‌కు 551 మంది దరఖాస్తు చేసుకోగా, 406 మంది పరీక్ష రాశారు. 394 మంది ఉత్తీర్ణత సాధించారు. ఐదేళ్ల న్యాయ విద్య లాసెట్‌కు 146 మంది దరఖాస్తు చేసుకోగా 117 మంది పరీక్ష రాశారు. 111 మంది ఉత్తీర్ణత సాధించారు. పిజి లాసెట్ ప్రవేశ పరీక్షకు 71 మంది దరఖాస్తు చేసుకోగా, 53 మంది పరీక్ష రాశారు. అందరూ అర్హత సాధించారు.

జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- కిడ్నీ బాధితులకు మెరుగైన సేవలే లక్ష్యం
- జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి అన్ని శాఖలపై సమీక్షలు చేస్తున్నట్లు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన 1, 2, 4, 7వ స్థాయీ సంఘాల సమావేశాలకు ఆమె అధ్యక్షత వహించారు. సమావేశాల్లో పలు శాఖల అధికారుల నివేదికలను పరిశీలించి, పలు కీలక సూచనలు చేశారు. 4వ స్థాయీ సంఘ సమావేశంలో ఆరోగ్య శాఖపై సమీక్షించారు. కవిటి, సోంపేట ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సదుపాయాలు తక్కువగా ఉన్నాయన్నారు. డయాలసిస్ బెడ్‌లు పెంచాలని అధికారులను ఆదేశించారు. రణస్థలం జెడ్‌పిటిసి సభ్యుడు టి.సీతారాం అక్కడి సిహెచ్‌సిలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. రెండో స్థాయి సంఘ సమావేశంలో డిఆర్‌డిఎ, డబ్ల్యుఎంఎ పనులపై సమీక్షించారు. ఎంపిడిఒల లాగిన్లలో పింఛను అర్హుల వివరాలు పెండింగ్‌లో ఉండడాన్ని గుర్తించిన చైర్‌పర్సన్, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చేపట్టిన పనులకు బిల్లులు వెంటనే చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఉద్దానం ప్రాజెక్టు పైపులైన్ల లీకేజీలపై దృష్టి

7వ స్థాయీ సంఘ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ పనులపై సమీక్షించారు. ఉద్దానం ప్రాంతంలో నీటి పైప్‌లైన్లు లీకవుతున్నాయని ఆమె అసంతృప్తి వ్యక్తం

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

చేశారు. వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను తగ్గించాలని సూచించారు. ఒకటో స్థాయి సంఘ సమావేశంలో విద్యుత్ శాఖపై జరిగిన సమీక్షలో లో ఓల్టేజీ సమస్యలు లేకుండా విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని ఆదేశించారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు 3వ, 5వ, 6వ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతిని వివరించారు. సమావేశాల్లో జెడ్‌పి సిఇఒ ఎల్.ఎన్.వి శ్రీధర్ రాజా, డిప్యూటీ సిఇఒ డి.సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు, పలువురు అధికారులు, జెడ్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షలు వాయిదా

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

యోగాంధ్ర-2025 కారణంగా ఈనెల 20, 21 తేదీల్లో నిర్వహించాల్సిన డిగ్రీ ఐదు, ఆరు సెమిస్టర్ స్పెషల్ డ్రైవ్, యుజి సప్లిమెంటరీ పరీక్షలను వాయిదా వేసినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ యుజి ఎగ్జామ్స్ డీన్ జి.పద్మారావు ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను జూలై 9, పదో తేదీల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఐటిఐ రెండో విడతకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐల్లో మొదటి విడత కౌన్సెలింగ్‌లో మిగులు సీట్ల ప్రవేశాలకు రెండో విడత నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రవేశాల జిల్లా కన్వీనర్ ఎల్.సుధాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో iti.Ap.Gov.in వెబ్‌సైట్‌లో జూలై 15వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని సమీపంలోని ప్రభుత్వ ఐటిఐల్లో 17వ తేదీ లోపు పరిశీలనకు హాజరు కావాలని తెలిపారు. కౌన్సెలింగ్ తేదీ త్వరలో తెలియజేయనున్నట్లు తెలిపారు.

సామగ్రితో పునరావాసానికి వెళ్తున్న గ్రామస్తులు

ఉన్న ఊరు, జ్ఞాపకాలను వదిలి...

- మూలపేట నిర్వాసితుల తరలింపు ప్రక్రియ ప్రారంభం
- ఆర్అండ్ఆర్ కాలనీలో తాత్కాలిక షెడ్లు నిర్మాణం

ప్రజాశక్తి- నౌపడ

ఊహ తెలిసినప్పట్నుంచీ ఆ ఊర్లోనే ఉన్నారు... ఊరుతో, ఆ వాతావరణంతో, చక్కని పొలాలు, కొబ్బరి తోటలతో ఉన్న అనుబంధం ఇకపై తెగిపోనుంది. కొత్త ప్రాంతం, కొత్త ఊరిలో ఇకపై తమ జీవితం కొనసాగించేందుకు వారంతా సన్నద్ధమవుతున్నారు. మూలపేట పోర్టు నిర్మాణంతో నిర్వాసిత గ్రామమైన విష్ణుచక్రం ఇప్పుడు పునరావాస కాలనీకి తరలించే ప్రక్రియ మొదలైంది. తాజాగా సంతబొమ్మాళి మండలం విష్ణుచక్రం లో నిర్వాసితులకు గృహాలు తొలగించి నౌపడ దరి ప్రభుత్వం 55 ఎకరాల్లో నిర్మిస్తున్న నిర్వాసిత కాలనీకి వారిని శరవేగంగా తరలించే ఏర్పాట్లు అధికారులు చేపట్టారు. గ్రామంలో 60 ఇళ్లు, 558 ప్రజలు ఉన్నారు. తొలుత ఆర్అండ్ఆర్ కాలనీలో ఒక్కో కుటుంబానికి 5 సెంట్లు స్థలం చొప్పున లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించారు. వారికి కేటాయించిన ఐదు సెంట్ల స్థలంలోనే ఒక పక్కన తాత్కాలిక రేకు షెడ్లను ప్రభుత్వం నిర్మించింది. అవసరమైన విద్యుత్ లైన్లు, డ్రెయినేజీ, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పించారు. ఈ నెల 15న పరిహారం చెల్లింపులకు ఇళ్లు, ఆస్తులు విలువ కట్టారు. ఇద్దరికి మినహా 58 పిడిఎఫ్ ఫ్యామిలీలకు రూ.5.45 కోట్లు పాత ఇళ్లకు పరిహారం చెల్లించారు. ఈ మేరకు గురువారం వారి ఇళ్లలోని సామగ్రిని బరువెక్కిన హృదయాలతో పునరావాస కాలనీకి నిర్వాసితులు తరలివెళ్లారు. దీంతో తహశీల్దార్ హేమసుందర్, రెవెన్యూ అధికారులు గ్రామాన్ని కాళీ చేయిస్తున్నారు. యంత్రాల సహాయంతో ఇళ్లను తొలగిస్తున్నారు. దీంతో ఉన్న ఊరిని చూసిన నిర్వాసితులు భావోద్వేగానికి గురై ఊరితో ఉన్న జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పునరావాస కాలనీకి తరలిపోతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగు

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు సూచించారు. శ్రీకాకుళం రూరల్ మండలం మునసబుపేటలోని గాయత్రి కళాశాలలో విద్యాశాఖ అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్యా ప్రమాణాలే లక్ష్యంగా నిర్దేశించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని, వారి హాజరు శాతం మెరుగ్గా ఉండాలని చెప్పారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజుకు సమస్యలు వివరిస్తున్న భాషా ఉపాధ్యాయులు

ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. ఎంఇఒలు నిరంతరం పాఠశాలలను పరిశీలించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

భాషోపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న భాషోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పిసిని వసంతరావుతో కూడిన బృందం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజుకు వినతిపత్రం అందించారు. తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని కోరారు. తెలుగు రాష్ట్రంలో తెలుగు మాధ్యమం లేకపోవడం విచారకరమన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు భాషా పండితులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుల పోస్టులను పునరుద్ధరించి, మాన్యువల్ బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

జామియా మసీదు అభివృద్ధికి కృషి

రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

నగరంలోని చారిత్రాత్మక జామియా మసీదు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ హామీనిచ్చారు. నగరంలోని జి.టి రోడ్డులోని పురాతన జామియా మసీదును గురువారం సందర్శించారు. స్థానిక ముస్లిం పెద్దలు మంత్రికి ఘన స్వాగతం పలికి మసీదు చరిత్రను, ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానమంత్రి 15 సూత్రాల అమలు కమిటీకి చెందిన బహదూర్ బాషా మాట్లాడుతూ మసీదు చుట్టూ ఉన్న ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరుకుందని చెప్పారు. వెంటనే మరమ్మతులు చేసి, గోడ ఎత్తు పెంచాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. సంబంధిత అంశాలపై మంత్రి సానుకూలంగా

జామియా మసీదును సందర్శిస్తున్న మంత్రి ఫరూక్

స్పందించారు. వక్ఫ్ బోర్డ్ ద్వారా నిధులు మంజూరు చేసి, మసీదు అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో షేక్ నిజాముద్దీన్, ఎండి అన్వర్‌బాషా, ఎమ్‌డి రఫీ, అబ్దుల్ గఫర్‌ఖాన్, షేక్ హుస్సేన్, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర ఎఫెక్ట్

- బస్సులు విశాఖ తరలింపు
- ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి- టెక్కలి

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ప్రజలను శనివారం విశాఖపట్నంలో నిర్వహించనున్న యోగాంధ్రకు ప్రజలను తరలించేందుకు టెక్కలి ఆర్‌టిసి డిపోలో బస్సులను తీసుకెళ్లారు. పర్యవసానం గురువారం వివిధ ప్రాంతాలకు సర్వీసులు నిలిపివేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ప్రయాణం చేయాలనుకున్న ప్రయాణికులు నానా అవస్థలకు గురయ్యారు. యోగాంధ్రాకు కోసం పాడేరు, ఆయా ప్రాంతాల్లోని విద్యార్థులను విశాఖ తరలించే క్రమంలో గురువారం 18 బస్సులను తరలించారు. అదేవిధంగా జలుమూరు, నరసన్నపేట, పోలాకి మండలాల నుంచి ప్రజలను తరలించేందుకు ఇదే డిపో నుంచి శుక్రవారం మరో 23 బస్సులు బయలుదేరనున్నాయి. టెక్కలి ఆర్‌టిసి డిపోలో 55 బస్సులు అందుబాటులో ఉన్నాయి. అందులో 40 బస్సులు వరకు తరలిపోతున్నాయి. దీంతో ఈ ప్రాంత ప్రయాణికులు గురు, శుక్ర, శనివారాలు

బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

తీవ్ర అసౌకర్యానికి గురికావాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. గురువారం పూండి, పాతపట్నం వైపు వెళ్లే సర్వీసులను రద్దు చేశారు. శుక్రవారం మరిన్ని సర్వీసులను రద్దు చేయనున్నారు. అయితే ప్రయాణికులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మికంగా సర్వీసులను రద్దు చేసి బస్సులను తరలించడంతో ప్రయాణం కోసం కాంప్లెక్స్‌కు చేరుకునే వారు గమ్యం చేరుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కాగా, ఆర్‌టిసి సర్వీసులు అర్ధాంతరంగా రద్దు కావడంతో గమ్యస్థానాలకు వెళ్లే ప్రయాణికులు ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురైంది. దీంతో ప్రయివేట్ వాహనదారులు ఇదే అదనుగా అదనపు రుసుంలు వసూళ్లు చేయడం గమనార్హం. ఇదిలా ఉండగా విద్యా సంవత్సరం ఆరంభంలో ఉండడం, బదిలీలు జరిగిన నేపథ్యంలో ఉద్యోగులు ఆయా ప్రాంతాలకు చేరుకునేందుకు కాంప్లెక్స్‌కు వెళ్లారు. బస్సులు లేవని తెలియడంతో అకింత అసహనానికి లోనయ్యారు.

యోగా దినోత్సవంలో పాల్గొనాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 'యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్' అనే థీమ్‌తో నిర్వహిస్తున్న యోగా దినోత్సవంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. యోగా శరీరానికే కాదు, మనసుకూ విశ్రాంతినిచ్చే సాధన అని పేర్కొన్నారు.

IDBI BANK **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్**

రిటైల్ రికవరీ, పైడా ఛాంబర్స్, 9-14-15, విఐపి రోడ్, సిరిపురం, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **శ్రీ సలావురావు నాగు మరియు శ్రీమతి సలావురావు శారద (ఋణగ్రహీతలు) వారిని చెల్లించవలసిన బకాయి మొత్తం ది.08-01-2025 నాటికి రూ.13,02,149/- (అక్షరాలా పదమూడు లక్షల రెండు వేల నూట నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో ఈ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.19-02-2025 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, చట్టం 2002 సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.17-06-2025 న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.08-01-2025 నాటికి రూ.13,02,149/- (అక్షరాలా పదమూడు లక్షల రెండు వేల నూట నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ప్లస్** తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరము

శ్రీకాకుళం జిల్లా మరియు శ్రీకాకుళం సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా మరియు శ్రీకాకుళం టౌన్, గుజరాతిపేట అలియాస్ హైయతినగరం గ్రామము, పురుషోత్తం నగర్ కాలనీ రోడ్, సర్వే నెం.142/2, డోరు నెంబర్ : 16-16-37 నందు 120 చ॥గ॥లు లేదా 100.2 చ॥మీ॥ల విస్తీర్ణము లోని స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **మొత్తం స్థలమునకు కొలతలు : తూర్పు నుండి పడమరకు :** 18 అ॥లు (లేదా) 5.472 చ॥మీ॥, **ఉత్తరం నుండి దక్షిణంకు :** 60 అ॥లు (లేదా) 18.24 చ॥మీ॥ మొత్తం 120 అ॥లు లేదా 100.2 చ॥మీ॥లు. **మొత్తం స్థలమునకు హద్దులు : తూర్పు :** యడ్లపల్లి భాగ్యలక్ష్మి, భర్త : శంకరరావు యొక్క ఖాళీ స్థలము, **దక్షిణం :** అంధవరపు వెంకట ముత్యాలు యొక్క లేఅవుట్, **పడమరకు :** చలపాక అరుణ, భర్త : జగదీశ్వరరావు యొక్క ఆర్.సి.సి. ఇల్లు, **ఉత్తరం :** రోడ్.

తేది : 17-06-2025,
ప్రదేశం : శ్రీకాకుళం

సం/- అధీకృత అధికారి,
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT KOTTURU
IA.392/2024 in OS.5/2014

Between:- **A.P.Grameena Vikas Bank,** Branch situated at Kotturu village and mandal, Srikakulam district. .....Petitioner/Plaintiff
And:-
1. Gedela Ramanamma (died)
2. Gedela Sanjeevarao, S/o.Late Vasudevarao, aged about 25 years, R/o.Irapadu village and post, Kotturu mandal, Srikakulam district.
....Respondents/Defendants
3. Gedela @ Pathivada Kannamma, W/o Satyanarayana, D/o.Late Vasudevarao, aged about 45 years, R/o. Bit 3, R & R colony, Irapadu, Kotturu mandal, Srikakulam district.
4. Gedela @ Sivvala Aparna, W/o.Rambabu, D/o.Late Vasudevarao, aged about 34 years, R/o. Pusam village, L.N.Peta mandal, Srikakulam district.
.....Respondents/Proposed Defendants
Respondents/Proforma Defendants No.3 & 4:
3. Gedela @ Pathivada Kannamma, W/o Satyanarayana, D/o.Late Vasudevarao, aged about 45 years, R/o.Bit 3, R & R colony, Irapadu, Kotturu mandal, Srikakulam district.
4. Gedela @ Sivvala Aparna, W/o.Rambabu, D/o.Late Vasudevarao, aged about 34 years, R/o.Pusam village, L.N.Peta mandal, Srikakulam district.

NOTICE

Please take this notice that the above matter is posted to **27-06-2025** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **27-06-2025 at 10.30 A.M.,** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

// By Court Order //
A. DHARMARAO
ADVOCATE FOR PLAINTIFF, KOTTURU.

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT KOTTURU
IA.393/2024 in OS.5/2014

Between:- **A.P.Grameena Vikas Bank,** Branch situated at Kotturu village and mandal, Srikakulam district. .....Petitioner/Plaintiff
And:-
1. Gedela Ramanamma (died)
2. Gedela Sanjeevarao, S/o.Late Vasudevarao, aged about 25 years, R/o.Irapadu village and post, Kotturu mandal, Srikakulam district.
....Respondents/Defendants
3. Gedela @ Pathivada Kannamma, W/o Satyanarayana, D/o.Late Vasudevarao, aged about 45 years, R/o. Bit 3, R & R colony, Irapadu, Kotturu mandal, Srikakulam district.
4. Gedela @ Sivvala Aparna, W/o.Rambabu, D/o.Late Vasudevarao, aged about 34 years, R/o. Pusam village, L.N.Peta mandal, Srikakulam district.
.....Respondents/Proposed Defendants
Respondents/Proforma Defendants No.3 & 4:
3. Gedela @ Pathivada Kannamma, W/o Satyanarayana, D/o.Late Vasudevarao, aged about 45 years, R/o.Bit 3, R & R colony, Irapadu, Kotturu mandal, Srikakulam district.
4. Gedela @ Sivvala Aparna, W/o.Rambabu, D/o.Late Vasudevarao, aged about 34 years, R/o.Pusam village, L.N.Peta mandal, Srikakulam district.

NOTICE

Please take this notice that the above matter is posted to **27-06-2025** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **27-06-2025 at 10.30 A.M.,** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

// By Court Order //
A. DHARMARAO
ADVOCATE FOR PLAINTIFF, KOTTURU.

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT KOTTURU
IA.394/2024 in OS.5/2014

Between:- **A.P.Grameena Vikas Bank,** Branch situated at Kotturu village and mandal, Srikakulam district. .....Petitioner/Plaintiff
And:-
1. Gedela Ramanamma (died)
2. Gedela Sanjeevarao, S/o.Late Vasudevarao, aged about 25 years, R/o.Irapadu village and post, Kotturu mandal, Srikakulam district.
....Respondents/Defendants
3. Gedela @ Pathivada Kannamma, W/o Satyanarayana, D/o.Late Vasudevarao, aged about 45 years, R/o. Bit 3, R & R colony, Irapadu, Kotturu mandal, Srikakulam district.
4. Gedela @ Sivvala Aparna, W/o.Rambabu, D/o.Late Vasudevarao, aged about 34 years, R/o. Pusam village, L.N.Peta mandal, Srikakulam district.
.....Respondents/Proposed Defendants
Respondents/Proforma Defendants No.3 & 4:
3. Gedela @ Pathivada Kannamma, W/o Satyanarayana, D/o.Late Vasudevarao, aged about 45 years, R/o.Bit 3, R & R colony, Irapadu, Kotturu mandal, Srikakulam district.

NOTICE

Please take this notice that the above matter is posted to **27-06-2025** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **27-06-2025 at 10.30 A.M.,** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

// By Court Order //
A. DHARMARAO
ADVOCATE FOR PLAINTIFF, KOTTURU.

గిరిజనులతో మాట్లాడుతున్న రెడ్డి శాంతి

గిరి శిఖరం సందర్శన

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని గొట్టిపల్లి పంచాయతీలోని చందనగిరి గిరిజన గ్రామాన్ని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం సందర్శించారు. ఎత్తయిన కొండలపై ఉన్న ఈ గ్రామంలో గిరిజనుల కష్టాలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, వారి హక్కులను కాలరాస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు రేషన్ తెచ్చుకోవడానికి పడుతున్న ఇబ్బందులను బాధగా ఉందన్నారు. చందనగిరిలోని గిరిజనులు రేషన్ కోసం సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నేలబొంతకు కాలినడకన వెళ్లి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వారికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తోందని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో రోడ్డు నిర్మించి వారికి జీవనోపాధికి, రవాణా సౌకర్యం కలిగించిన ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, వైసిపి మండల కన్వీనర్ పోలాకి జైమునిరావు, సర్పంచ్ జనర్దనరావు, జమ్మయ్య అప్పారావు పాల్గొన్నారు.

నియామక పత్రం అందుకుంటున్న సురేష్ కుమార్

బిసి సంక్షేమ సంఘం
జిల్లా అధ్యక్షులుగా సురేష్ కుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా కూటికుప్పల సురేష్ కుమార్ నియమితులయ్యారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో బిసి సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో ఆ సంఘ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా నాగళ్ల మురళీధర్, జిల్లా కార్యదర్శిగా కవిటి దేవరాజ్, జిల్లా ప్రచార కార్యదర్శిగా కిల్లి కుమారస్వామి నియమితులయ్యారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ బిసిల అభ్యున్నతకి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. గ్రామీణ స్థాయి నుంచి బిసి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు పాటుపడతానన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరావు, రాష్ట్ర ఇంచార్జ్ వై.నూకణమ్మ, రాష్ట్ర కార్యదర్శి పిళ్లా కన్నన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

జీడికి మద్దతు ధర కల్పించాలి

ప్రజాశక్తి- పలాస

ఉద్దాన ప్రాంతం జీవనాధారమైన జీడి పిక్కలకు మద్దతు ధర కల్పించి రైతుల నుంచి నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎపి జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారం కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర పంటల జాబితాలో జీడి పంటను చేర్చి రైతు సేవా కేంద్రాల ద్వారా 80 కేజీలు జీడి పిక్కల బస్తా రూ. 16 వేలుకు కొనుగోలు చేయాలన్నారు. జీడి బోర్డు, జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ... జీడి సమస్యలను పరిష్కరించాలని తాను అసెంబ్లీలో రెండు సార్లు ప్రస్తావించానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి జీడి పంటకు మద్దతు ధర కల్పించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీడి రైతులు అంబటి రామకృష్ణ, కోనేరు రమేష్, మడ్డు రాఘవరావు, అర్లి దనేష్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న రెడ్డీస్ ప్రతినిధులు

సాగులో నూతన సాంకేతికత అవసరం

ప్రజాశక్తి- బూర్జ

మండలం సింగన్నపాలెంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యంత్ర సాయంతో వరి విత్తనాల వితరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సాంకేతికత ద్వారా ఒకేసారి ఎరువులు, విత్తనాలను నేలలో వేయడం జరుగుతోందని, ఈ విధానం వలన సకాలంలో సాగు చేయడంతో పాటు తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. ప్రతి ఎకరాకు 13 నుంచి 15 కిలోల వరి విత్తనాలు వినియోగించి మంచి ఫలితాలు పొందవచ్చునని ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ పి.తవిటినాయుడు తెలిపారు. అదే విధంగా ఈ విధానంతో కూలీల కొరతను కూడా తగ్గించవచ్చన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ గత మూడేళ్లుగా రెడ్డీస్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని, రైతులకు మంచి మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బూర్జ మండల సమన్వయకర్తలు డి.యేసు, ఎం.ఈశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

కృష్ణచైతన్య పరామర్శ

నరసన్నపేట: మండలంలో నర్సింగపల్లిలో వైసిపి నాయకులు సింహాచలం, రేగాటి వెంకటరమణ తల్లి అమ్మన్నమ్మ అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న పోలాకి జెడ్‌పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మురళీధర్, జెడ్‌పిటిసి చింతు రామారావు, పంచాయతీ విభాగం అధ్యక్షులు బగ్గు రమణయ్య, అటవీశాఖ మాజీ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, సర్పంచ్ కనపల శేఖం పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న కృష్ణచైతన్య

దేశాయ్ ఛానల్‌కు గ్రహణం

- రూ.45 లక్షల వ్యయం
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం
- శివారు భూములకు సాగునీరు ప్రశ్నార్థకం

పంటలు పండించేందుకు సాగునీరు అందించాల్సిన దేశాయ్ ఛానల్‌కు గ్రహణం పట్టింది. ప్రతిఏటా శివారు భూములకు సాగునీరు అందిస్తాం. అన్నదాతను ఆదుకుంటామని ప్రకటనలు గుప్పిస్తున్న ప్రభుత్వాలు ఛానల్ అభివృద్ధికి లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నప్పటికీ అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదని రైతులు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

ప్రజాశక్తి- బూర్జ

అన్నదాతకు అవస్థలు తప్పడం లేదు. ప్రతిఏటా ప్రభుత్వాలు శివారు భూములకు సాగునీరు అందిస్తాం, రైతన్నలకు అండగా ఉంటామని ప్రకటనలు గుప్పిస్తున్న ప్రతిసారి కొండంత ఆశతో వ్యవసాయానికి సిద్ధమవుతున్న రైతన్నలకు నిరాశ ఎదురవుతుంది. మండలంలోని రైతులకు ఈ ఏడాదైన శివారు భూములకు సాగునీరు అందడం ప్రశ్నార్థకంగానే మారింది. ఆటు పాలకొండతో పాటు బూర్జ మండలంలోని సుమారు 1786 ఎకరాలకు సాగునీరు అందించాల్సిన దేశయ్ ఛానల్ మరమ్మతులకు గురి కావడంతో రైతుల భవిష్యత్ అగమ్య గోచరంగా తయారైంది. నాగావళి నది ఓపెన్ హెడ్ ఛానల్ పాలకొండ మండలం అన్నవరం నుంచి బూర్జ మండలం అల్లెన ఆయకట్టు వరకు సుమారు 5.8 కిలోమీటర్లు పొడవు ఉన్న దేశయ్ ఛానల్ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోకపోవడంతో సాగునీరు రావడం లేదని రైతులు వాపోతున్నారు. దేశయ్ ఛానల్ ద్వారా అటు పాలకొండ మండలం అన్నవరం, అంపిలి, కొండాపురం, బూర్జ మండలం పరిధిలో డొంకలపర్త, తుడ్డలి, లక్కుపురం, అల్లెన, పాలవలస గ్రామాలకు చెందిన 1786 ఎకరాలకు సాగునీరు అందేది. అయితే శివారు భూములకు సాగునీరు అందించేందుకు ప్రతి ఏడాది అధికారులు తూతూ మంత్రంగా పనులు జరిపినప్పటికీ అవసరమైన సాగునీరు అందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

కొట్టుకుపోయిన దేశాయ్ ఛానల్ బట్టిగట్టు

లక్షల్లో వ్యయం...

అయితే ఈ ఏడాది అత్యధికంగా ఇరిగేషన్, ఎన్‌ఆర్‌ఇజిఎస్ సుమారు రూ.45 లక్షలతో దేశాయ్ ఛానల్ కోసం నిధులను ఖర్చు చేశారు. అయితే లక్షలాది రూపాయల వ్యయం చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమని రైతులు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. తూతూ మంత్రంగా పనులు చేపట్టడంతో శివారు భూములకు కూడా సాగునీరు అందడం ప్రశ్నార్థకంగానే ఉందని రైతుల ఆరోపిస్తున్నారు. ఈ ఏడాది పాలకొండ మండలంలో ఉపాధిహామీ పథకం ఆరు వారాల పనులు చేపట్టగా ఇందుకు సంబంధించి ఒక వారానికి 350 మంది కూలీలు చొప్పున ఆరు వారాలకుగాను 3.5 కిలోమీటర్ల మేర 2,100 మంది కూలీలు పాల్గొన్నారు. ఇందుకోసం రూ.22,27,078 చెల్లించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అలాగే బూర్జ మండలానికి సంబంధించి ఉపాధి కూలీలు ఆరు వారాలు పనిచేయగా ఇందులో 2.30 కిలోమీటర్ల జంగిల్ క్లియరెన్స్‌గాను ఉపాధి కూలీలు పనులు చేపట్టగా కూలీలకు రూ.19 లక్షలు వేతనాల రూపంలో చెల్లించినట్లు అధికారులు చెబుతున్నారు.

మరమ్మతులకు గురైన షట్టర్లు

మరో నాలుగు లక్షలు

దేశాయ్ ఛానల్ జంగిల్ క్లియరెన్స్‌కు ఈ ఏడాదిలో ఉపాధిహామీ పథకం కింద కేవలం 5.8 కిలోమీటర్లుగాను 2970 మంది ఉపాధి కూలీలు పాల్గొనగా వీరికి రూ.41,27,078 వేతనాల రూపంలో ప్రభుత్వం చెల్లించిందని, మరోవైపు నీటిపారుదలశాఖ ఇదే ఛానల్ జంగిల్ క్లియరెన్స్‌కు రూ. 4 లక్షల వ్యయంతో పనులు చేపట్టడం జరిగింది. మొత్తం ఐదు కిలోమీటర్ల జంగిల్ క్లియరెన్స్‌కు రూ.45 లక్షల 27 వేలు ఖర్చు చేయడం విడ్డూరంగా ఉందని రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా నాగావళి నది నుంచి నీరు దేశాయ్ ఛానల్‌కు వెళ్లేదని, సుమారు 40 అడుగుల అడ్డుకట్ట కొట్టుకు పోవడంతో ఆరేళ్ల నుంచి నాగావళి నీరు దేశాయ్ ఛానల్‌కు రాకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి తమ భూములకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని పాలకొండ, బూర్జ మండలాల రైతులు కోరుతున్నారు.

కాలువ ద్వారా సాగునీరందడం లేదు

గత ఐదేళ్లుగా దేశాయ్ ఛానల్ ద్వారా సాగునీరు అందడం లేదు. తూతూ మంత్రంగా జంగిల్ క్లియరెన్స్ చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. నదిలో మేట్లు వేసిన ఇసుకను తొలగించేందుకు చర్యలు చేపట్టలేదు. శివారు భూములకు సాగునీరు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.

- ఆనంద పాణిగ్రహి, రైతు, వై.పర్త

నిరాశే మిగులుతోంది

వ్యవసాయ సాగుకు అవసరమైన సాగునీరు అందక పోవడంతో పంటలు నష్ట పోతున్నాం. ప్రతి ఏటా చివరకు నిరాశే మిగులుతుంది. లక్షలు ఖర్చు పెడుతున్నాం, అభివృద్ధి చేస్తాం, సాగునీరు అందిస్తాం అని ప్రకటన గుప్పిస్తున్నారు తప్ప ఫలితం శూన్యం. ఈ ఏడాదైనా దేశాయ్ ఛానల్ ద్వారా సాగునీరు అందించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

- ఐ.అప్పారావు, రైతు, వై.పర్త



నదివైపు జంగిల్ క్లియరెన్స్ చేయని దేశాయ్ ఛానల్

చైతన్య రథాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

ప్రచార రథం ప్రారంభం

శ్రీకాకుళం సిటీ: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె.అనిత, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ టి.శ్రీకాంత్ చైతన్య రథం ప్రారంభించారు. ప్రమాద కరమైన వ్యాధులు నియంత్రణ, చైతన్యం రెండు అంశాలపై దృష్టి పెట్టనున్నట్లు వివరించారు.

23న జాబ్‌మేళా

టెక్కలి : టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 23న జాబ్‌మేళా నిర్వహించనున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ చదివిన నిరుద్యోగులు హాజరు కావచ్చునని అన్నారు. సుమారు పది కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీడి పరిశ్రమలు పున:ప్రారంభం

పలాస : పలాసలో గత మూడు వారాలుగా మూతపడిన జీడిపరిశ్రమలు గురువారం పున:ప్రారంభమయ్యాయి. పప్పు ఎగుమతులు ఆశించిన మేరకు జరగడం లేదంటూ పలాస-కాశీబుగ్గ పారిశ్రామికవాడతో పాటు ఇతర ప్రాంతాల్లోని సుమారు 300 కర్మాగారాలు ఈ నెల 2న నుంచి బంద్ పాటించాయి. తొలుత ఈ నెల 15 వరకు బంద్ చేస్తున్నట్లు వ్యాపారుల సంఘం ప్రకటించింది. అనంతరం మరో మూడు రోజుల పాటు కార్యకలాపాలు నిలిపివేసింది. గురువారం నుంచి అన్ని రకాల పనులు ప్రారంభించినట్లు సంబంధిత ప్రతినిధులు తెలిపారు. కాగా, బంద్ అంటే పూర్తిగా పాటించాలని, కొంత మంది కార్మికులకు పనులు కల్పించడం ఏమిటని ఇటీవల కార్మికులు స్థానిక కాష్యూ అసోషియేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పరిశ్రమలు తెరవాలని, కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని నినాదాలు చేశారు. దీనిపై స్పందించిన యాజమానులు ఎట్టకేలకు గురువారం జీడిపరిశ్రమలు తెరిచి కార్మికులకు ఉపాధి కల్పించారు.

ప్రిన్సిపాల్‌గా చంద్రమౌళి

పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

మెళియాపుట్టి: మెళియాపుట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా చంద్రమౌళి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈయన ఆమ దాలవలస ఫిజికల్ అధ్యాపకునిగా పనిచేస్తూ... ఉద్యోగోన్నతి పొంది ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు పనిచేసిన ప్రిన్సిపాల్ పద్మావతి ఇటీవల సరుబుజ్జిలి బదిలీ అయ్యారు. ఈయనను అధ్యాపకులు, సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. .

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

పలాస: ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకొని బలోపేతం చేసేదిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కాశీబుగ్గ ఎంపిపి స్కూల్ ఈ ఏడాది నుంచి అప్‌గ్రేడ్ అయ్యి హైస్కూల్‌గా మారింది. ఈ సందర్భంగా తొలి అడ్మిషన్లను గురువారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, పుస్తకాలు, బట్టలు, షూష్, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తుందని అన్నారు. అలాగే మహిళా సమైఖ్య కేంద్రం వద్ద బిసి కుటుంబాలకు ఆదరణ పథకం ద్వారా ఉపయోగకరమైన వివిధ రకాల వస్తువులను పంపిణీ చేశారు. ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాస్, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, పలాస, వజ్రపుకొత్తూరు ఎంపిడిఒలు కె.వసంత కుమార్, ఎన్.రమేష్‌నాయుడు, పాఠశాల హెచ్‌ఎం, స్కూల్ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామగ్రిని అందజేస్తున్న ఎమ్మెల్యే శిరీష

వ్యాపారులకు అండగా ఉంటా

వ్యాపారులకు ఎటువంటి సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బెల్లం విక్రయిస్తున్నామని, ఎక్సైజ్ అధికారులు పలుమార్లు దాడులు చేసి నోటీసులు జారీ చేస్తున్నారని, దీనివల్ల తమ వ్యాపారాలు సన్నగిల్లుతుందని ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు. తాము నల్లబెల్లం విక్రయాలు చేపట్టకపోయినా అధికారులు తమపై నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తమకు అదుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన శిరీష ఎక్సైజ్ అధికారులతో ఫోన్ మాట్లాడారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వ్యాపారులు ఎస్.ప్రసాద్, టి.సుధాకర్, కె.వెంకట రమణ, టి.తవిటిరాజు, జె.నరేష్, జె.నాగరాజు, పి.రమణ, టి.రవి, టి.విజయ్, ఎం.సత్యనారాయణ, కళ్యాణ్ ఉన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

షాపుల వేలం ఖరారు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న మున్సిపల్ షాపులకు ఇటీవల నిర్వహించిన వేలం పాటలో అత్యధికంగా పాడిన వేలం పాటలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన గురువారం అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శారాభూ వీధి వద్ద ఉన్న షాపు నంబరు -1కి నిర్వహించిన వేలంలో హెచ్చు పాటదారులు చిన్నల రాజ్యలక్ష్మి రూ.8,200కు ఎక్కువగా పాడారు. జిఎస్‌సి 18 శాతం కలుపుకొని మొత్తం 9,676 నెలకు ఒక్కంటికీ మూడేళ్లు షాపులు లీజుకు ఇచ్చేందుకు కౌన్సిల్ ఆమోదించింది. అదేవిధంగా షాపు నంబరు-2 ఆనంద కుమార్ దాస్ ఎస్‌టి కేటగిరి కింద షాపు కేటాయించేందుకు కౌన్సిల్ ఆమోదించింది. షాపు నంబరు 3 పచ్చిగొల్ల కామేశ్వరరావు, షాపు నంబరు -4 ప్రత్తి రాగామంజూరి, షాపు నంబరు -5 బత్తుల వీరాజ్జు, షాపు నంబరు - 6 ప్రత్తి యశ్వంత్‌లకు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదించింది. దీంతో పాటు ఆస్పత్రి రోడ్డులో ఉన్న నాలుగు షాపులకు అత్యధికంగా వేలంలో దక్కించుకున్న లబ్ధిదారులు భైరాగి రవి కిరణ్, భైరాగి మధుర్, భైరాగి వంశీధర్, రత్నాల చంద్రశేఖర్‌కు లీజుకు ఇచ్చేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎస్‌సి కింద కేటాయించిన రెండో షాపు విషయంలో సబ్ లీజుకు ఇవ్వకుండా అధికారులు దృష్టి సారించాలని కౌన్సిలర్ బచ్చు జగన్ కోరారు. కోటను సద్వినియోగం చేసుకుని తక్కువ ధరకు పాట పాడి ఎక్కువ ధరకు అద్దెకు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోందని పరిశీలించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి, మున్సిపల్ మేనేజర్ అప్పలస్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్‌ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర పాల్గొన్నారు.

ముగ్గురికి కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఉద్యోగంలో ఉండగా మరణించిన వారి సేవలను మరచిపోలేమని వారి కుటుం బాలను ఆదుకోవడం తమ బాధ్యతని జడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. నూతనంగా ఉద్యోగం పొందిన వారు నిబద్ధతతో పని చేస్తూ, కార్యాలయానికి, జెడ్‌పికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ, పదవీ విరమణకు ముందే మరణించిన ముగ్గురు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు సాంఘిక భద్రతా పథకం కింద ఉద్యోగ నియామక పత్రాలను బుధవారం జడ్‌పి బంగ్లాలో అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారిలో పాణిగ్రాహి సిద్ధేశ్వర్‌కు ఎంపిపి కంచిలిలో ఆఫీస్ సబార్డినేట్‌గా, బిడ్డిక మధుశ్రీ ఎంపిపి సీతంపేటలో ఆఫీస్ సబార్డినేట్‌గా, ఇళ్ల మేఘనకు ఎంపిపి గారలో ఆఫీస్ సబార్డినేట్‌గా నియమించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ పిఇఒ ఎల్‌ఎన్‌వి. శ్రీధర్ రాజా, డిప్యూటీ సిఇఒ డి.సత్యనారాయణ పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు పొందిన వారితో చైర్‌పర్సన్ విజయ

రణస్థలం రూరల్ : మాట్లాడుతున్న మంత్రి సవిత

యోగాంధ్రను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

ఈ నెల 21న విశాఖపట్నం, భీమిలి బీచ్‌రోడ్డులో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో యువత అధికసంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అధ్యక్షతన గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గం యోగాంధ్ర 2025 సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది పాల్గొననున్నారని, దేశవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొనబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి జియో ట్యాగింగ్ ట్యాగ్, టీషర్ట్, యోగా మాట్ ఉచితంగా అందజేయబడతాయన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఈశ్వరరావు మాట్లాడుతూ విశాఖలో జరగబోయే యోగా కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించ బోతుందన్నారు. కార్యక్రమంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, టిడిపి మాజీ అధ్యక్షులు చౌదరి నారాయణమూర్తి, విశ్వక్సేన్, కూటమి నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పొందూరు: విశాఖపట్నంలో 21న నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమంపై అధికారులు, కూటమి నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. యోగా కార్యక్రమం పరిశీలకులు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రావు, టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, మండల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ: యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నుంచి విజయవంతం చేద్దామని ఎపిఇపిడిసిఎల్ ఎస్‌ఇ నాగిరెడ్డి కృష్ణమూర్తి అన్నారు. 80 అడుగుల రోడ్డులో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మ కుమారీస్ బుధవారం ఏర్పాటు చేసిన యోగాంధ్రా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక ప్రదేశాల్లో యోగాంధ్రా కార్యక్రమాల నిర్వహణపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు. ఆయుష్ విభాగం, యోగా శిక్షకులు ఈ కార్యక్రమం పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఇఇ పి.యోగేశ్వరరావు, డిఇఇ సిహెచ్ వెంకటేశ్వర రావు, ఎఎజె సురేష్, ఎస్.వెంకటరావు, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు జయలక్ష్మి, రమణ, రాధ, నిర్మల, యోగా గురువులు పాండ్రంకి మురళీకృష్ణ, జాడ చంద్రశేఖర్, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రణస్థలం: ఈ నెల 21న విశాఖ ఆర్‌కె బీచ్‌లో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ సనపల కిరణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మాట్లాడుతూ విశాఖలో జరిగే యోగా కార్యక్రమంలో స్వచ్ఛందంగా అందరూ పాల్గొనాలన్నారు. ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అటువంటి మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను చేకూర్చేది యోగా మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు మండలంలోని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చేందుకు ఎంపిడిఒ ఈశ్వరరావు పర్య వేక్షణలో రవాణా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక ఏలియన్స్ క్లబ్ ఆధ్వర్యాన సురంగి రాజా మైదానంలో యోగా శిక్షణకు జి.కామరాజు మాస్టారు పర్యవేక్షణలో 500 మందితో సామూహిక యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, పతంజలి యోగా గురువు సంజీవరెడ్డి, శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి, లక్ష్మణరావు, బత్తుల వెంకటరమణ, డి.గోపి, కాళ్ల నరసింహ, బాలకృష్ణ, చాట్ల లోహిదాస్ పాల్గొన్నారు.

పలాస : మున్సిపల్ కార్యాలయంలో యోగా విజయవంతంపై కమిషనర్ ఎన్.రామారావు స్వచ్ఛంద సంస్థలు, విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు, కాలేజీ ప్రిన్సిపాల్, కార్యదర్శులతో సమీక్షించారు.

ఎట్టకేలకు తహశీల్దార్ నియామకం

టెక్కలి : టెక్కలి మండల తహశీల్దార్‌గా డి.సత్య నారాయణ నియమితులయ్యారు. కొద్ది నెలల నుంచి ఖాళీగా ఉన్న ఈ స్థానాన్ని ప్రభుత్వం ఎట్టకేలకు భర్తీ చేసింది. ఇటీవల నిర్వహించిన బదిలీల్లో భాగంగా టెక్కలి తహశీల్దార్‌ను నియమించారు. గత పది రోజులుగా ఈయన కలెక్టరేట్‌లో విధులు నిర్వహించారు. జాయినింగ్ రిపోర్టు అక్కడే ఉన్నా జిల్లా రెవెన్యూ అధికారికి రిపోర్టు అందజేశారు. అయితే ఇంకా టెక్కలిలో తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించలేదు. ఇటీవల టెక్కలిలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటనలో పాల్గొని, అనంతరం ఆర్‌డిఒ ఎం.కృష్ణ మూర్తిని మర్యాదపూర్వకంగా కలుసుకుని మరలా వెళ్లి పోయారు. అయితే ఈ నెల 21న విశాఖలో నిర్వహించనున్న యోగాంధ్ర విధి నిర్వహణలో పాల్గొని తరువాత బాధ్యతలను స్వీకరించనున్నారు. మొత్తానికి పూర్తిస్థాయిలో తహశీల్దార్‌ను నియమించారు.

చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే శిరీష

ఎమ్మెల్యేల పరామర్శ

కోటబొమ్మాళి: పారిశ్రామికవేత్త, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కళింగ కోమటి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, టిడిపి మండల అధ్యక్షులు బోయిన రమేష్ మాతృమూర్తి ప్రేమకుమారి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న నరసన్నపేట, పలాస ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీలు గురువారం పరామర్శించారు. కోటబొమ్మాళిలో బోయిన గోవింద రాజులు నివాసానికి వెళ్లిన ప్రేమకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో పలాస చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, పలాస టిడిపి నేత శాసనపురి మురళి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ అదే తంతు

టెక్కలి: టెక్కలిలోని రవీంద్రభారతి పాఠశాల వ్యవహారం రోజురోజుకూ వివాదస్పదంగా మారుతుంది. ఈ విద్యాసంవత్సరం ఆరంభమై వారం రోజులు అవుతుంది. ఇప్పటికీ పాఠశాల తెరుచుకోకపోవడంతో అందులో చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన చెందుతున్నారు. పాఠశాలకు ఎటువంటి అనుమతులు లేనికారణంగా ఈ నెల 8న ఎంఇఒ తాళాలు వేసి సీజ్ చేశారు. అయితే ఈ నెల 16 నుంచి పాఠశాల యథావిధిగా తెరుస్తామని ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు మెసేజ్ పెట్టి లోకేషన్ పెట్టారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అక్కడికి వెళ్లి చూడగా... మరో ప్రయివేట్ పాఠశాల అక్కడ నిర్వహిస్తుంచారు. దీనిని చూసిన తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం తమల్ని తప్పుదారి పట్టించిందని వాపోయారు. పాఠశాలలో చదివే ప్రాథమిక స్థాయి విద్యార్థుల పరిస్థితి ఒకలా ఉండగా, ఉన్నత పాఠశాలకు వచ్చిన విద్యార్థుల పరిస్థితి మరింత గందరగోళంగా మారింది.

నేడు రెవెన్యూ దినోత్సవం

నందిగాం : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు రెవెన్యూ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఆర్.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, రెవెన్యూ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.

విత్తనాలు వినియోగించుకోవాలి

లావేరు: ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న వరి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని లావేరు జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు అన్నారు. గురువారం చిన్న మురపాక సచివాలయంలో రైతులకు రాయితీపై అందజేస్తున్న వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం రాయి తీపై విత్తనాలు అందించడం ఆనందదా యకమని, ఎరువులు, పురుగు మందులు, యంత్రాలు తదితర పరికరాలు రాయితీపై అందించి రైతులను ఆదుకో వాలని కోరారు. టిడిపి మండల నాయకుడు కె.రమణ బాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ పి.వంశీ, జి.పూర్ణిమ, ఎస్.నరసింహులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి సీతనాయుడు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

యోగాంధ్ర కోసం ఏర్పాట్లు

- విశాఖ కార్యక్రమానికి జిల్లా నుంచి 20 వేల మంది
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం, విశాఖపట్నం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21న విశాఖపట్నంలో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే 'యోగాంధ్ర 2025' కార్యక్రమానికి జిల్లా నుంచి 20 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇందుకోసం 430కి పైగా బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ఆయా బస్సుల ఇన్‌ఛార్జీలు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి గురువారం ట్రయల్ రన్ నిర్వహించారు. బస్సుల్లో ప్రయాణించే ప్రతి బృందానికి బాధ్యత వహించే ఇన్‌ఛార్జీలను కలెక్టర్ స్వయంగా ఎంపిక చేశారు. బస్సులు, పార్కింగ్ ప్రాంతాలు, వేదికల వరకూ రాకపోకల ఏర్పాట్లు, పాల్గొనే వారికి అందించే అల్పాహారం, టీ-షర్టులు, మ్యాట్లు, వాటర్ ప్యాకెట్లు, మరుగుదొడ్ల లొకేషన్లను తుది పరిశీలన చేశారు. ట్రయల్ రన్‌లో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు గొండు శంకర్, నడుకుదుటి ఈశ్వరరావు, కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాంపిల్స్ సేకరిస్తున్న శ్రీరాములు

కల్తీ సరుకులు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని పూండి వర్తక, వ్యాపార కేంద్రంలోని కిరాణా షాపుల్లో కాలం చెల్లిన, కల్తీ పదార్థాలు విక్రయాల చేసే షాపుల ఆట కట్టిస్తామని ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి జి.శ్రీరాములు హెచ్చరించారు. పూండి కేంద్రంలోని వెంకటేశ్వర సూపర్ మార్కెట్, సంతోషి కిరాణా, మరి కొన్ని షాపుల్లో గురువారం తనిఖీలు చేపట్టారు. కల్తీ జరిగినట్లు అనుమానించి నెయ్యి, కందిపప్పు, మినప గుళ్ల శాంపిల్స్ సేకరించారు. పూండి పరిసర ప్రాంతాల వినియోగదారులు నుంచి పెద్ద ఎత్తున ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదులు వెల్లడంతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఐతే వ్యాపారులు ఫుడ్స్ సేఫ్టీ అధికారులపై తిరగబడి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా బెదింపులకు సైతం దిగడం స్థానికంగా సంచలనం కలిగించింది. ఈ విషయమై ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీరాములు మాట్లాడుతూ పూండిలోని కిరాణా షాపుల్లో కల్తీ జరిగినట్లు అనుమానించి శాంపిల్స్ సేకరించామని, వాటిని హైదరాబాద్‌లోని సెంట్రల్ ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీకి పంపిస్తామని తెలిపారు. అక్కడ నుంచి ఫలితాలు వచ్చిన వెంటనే సంబంధిత కిరాణా షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సికెల్‌సెల్ ఎనీమియా నిర్మూలనకు కృషి

జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి అనిత

ప్రజాశక్తి - శ్రీకాకుళం

2027 నాటికి సికెల్‌సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కె.అనిత పిలుపునిచ్చారు. సికెల్‌సెల్ ఎనీమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పి.జగన్మోహనరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం సికెల్‌సెల్ ఎనీమియా బ్యానర్‌ను డిఎంహెచ్‌ఒ అనిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికెల్‌సెల్ ఎనీమియా నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తమ పరిధిలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలలన్నారు. అనుమానాస్పద వ్యక్తులకు రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎర్ర రక్తకణాలకు సంబంధించిన ఈ వ్యాధి జన్యుపరంగా తల్లిదండ్రుల నుంచి సంక్రమిస్తుందన్నారు. రక్తంలో ఎర్ర రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్లు పసుపు రంగులోకి మారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, అలసట, అంటువ్యాధుల సంక్రమణ, గర్భధారణ సమయంలో సమస్యలు

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జగన్మోహనరావు

తదితరమైనవి ఈ వ్యాధి లక్షణాలని వివరించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే హైడ్రాక్సీయూరియా మాత్రలతో పాటుగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇవ్వడంతో పాటు అవసరమైతే రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఒ మేరీ కేథరిన్, ఆర్‌బిఎస్‌కె నోడల్ ఆఫీసర్ వెంకట్, పెంకి చైతన్య కుమార్, డిప్యూటీ డెమో మహంతి వెంకటేశ్వరరావు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లీప్ యాప్‌తో అవస్థలు

టెక్కలి: విద్యాశాఖలో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల హాజరు పట్టీ విషయంలో లీప్ యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పాఠశాలలు తెరుచుకున్నప్పటి నుంచీ మొదటి రెండు రోజులు సక్రమంగా యాప్ పని చేసింది. తర్వాత నుంచి ఉపాధ్యాయుల సహనాన్ని యాప్ పరీక్షిస్తుంది. గురువారం యాప్ అప్‌డేట్ అయినా సర్వర్ సమస్యతో చాలా వరకు ఆటెండెన్స్ పడలేదు. దీంతో గందరగోళంగా మారింది. నిర్ణీత సమయానికే ఉపాధ్యాయులు పాఠశాలల విధులకు హాజరవుతున్నా... యాప్ పనిచేయకపోవడంతో అసౌకర్యానికి గురవుతున్నారు. శనివారం నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా పాఠశాలల విద్యార్థులతో కార్యక్రమం చేయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ ఫొటోలు అప్‌లోడ్ చేసేందుకూ ఉపాధ్యాయులు పలు అవస్థలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి లీప్ యాప్‌ని సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

నరసన్నపేట : ఈ నెల 20న 33/11కెవి ఉర్లాం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని, 11 కెవి చోడవరం ఫీడర్‌పై కొత్తలైన్ వేస్తున్నందున విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎఇ శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నడగాం నుంచి నుండి సుందరాపురం వరకు, నడగాం నుంచి చోడవరం వరకు, నడగాం నుంచి వెంకటాపురం వరకు అన్ని గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్

కార్యకర్తలే కీలకం

రణస్థలం: రణస్థలం వైసిపి మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో రణస్థలం పంచాయతీ కార్యకర్తలతో కార్యకర్తే కీలకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే కీలకమని కొన్నేళ్లుగా పార్టీ బలోపేతం కోసం తమ జీవితాలను అంకితం చేసిన వారి సేవలు మరువలేమన్నారు. ప్రతిఒక్క కార్యకర్త గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలన్నారు. అలసత్వం వద్దని ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండి పార్టీ విజయం కోసం అన్ని ప్రయత్నాలు చేయాలన్నారు. కలిసికట్టుగా పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తామని స్పష్టం చేశారు. ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా తనను సంప్రదించాలని, వాటిని పరిష్కారం చేసే దిశగా అడుగులు వేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరిమజ్జి భాస్కరరావు, బిసి సెల్ అధ్యక్షులు మజ్జి రమేష్, ఎంపిటిసి కరిమజ్జి రమణ, నాయకులు మహంతి జోగినాయుడు, చందక రమణ, మహంతి గురునాయుడు, పసుపురెడ్డి సురేష్, కెల్ల ఆది నారాయణ, కలిశెట్టి భద్రయ్య, కెల్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి- పొందూరు

మండలం రాపాకలో రామాలయం వీధిలో గురువారం 16 కెవి విద్యుత్ ట్రాన్స్ పార్మర్‌ను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. వారం రోజుల క్రితం పిడుగుపాటు కారణంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు వీధిలోని పలు ఇళ్లల్లో ప్యాన్లు, ఇన్వర్టర్లు వంటివి కాలిపోయాయి. దీంతో తాత్కాలికంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినప్పటికీ రెండురోజులే పనిచేసి ఆ ట్రాన్స్‌ఫార్మర్ కూడా కాలిపోవడంతో బుధవారం అర్థరాత్రి నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు నానా అవస్థలు పడ్డారు. విద్యుత్ శాఖ ఎఇ సుధీర్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే కొత్తగా 16

ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్ పునరుద్దరణ కావడంతో గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సన్మానిస్తున్న సంఘ నాయకులు

అగ్నికుల క్షత్రియులకు అవకాశం ఇవ్వాలి

ప్రజాశక్తి- సోంపేట

టిడిపి మండల అధ్యక్షునిగా అగ్నికుల క్షత్రియలకు అవకాశం ఇవ్వాలని సంఘ పెద్దలు కోరారుం. కోదండ కృష్ణ అధ్యక్షతన మండలం టిడిపి నాయకులు, అగ్నికుల క్షత్రియులు అందరూ ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మండల స్థాయిలో నలుగురు ఆస్పరెంట్ ఉన్నారని, నియోజవర్గ స్థాయిలో అగ్నికుల క్షత్రియులకు ఒక అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం సంఘ నాయకులు ఎమ్మెల్యే అశోకుని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, పాపారావు, ధర్మారావు, వీరస్వామి, సోమేశ్వరరావు, జోగారావు, వీరస్వామి, రామస్వామి, కూర్మారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గం అగ్నికుల క్షత్రియ ప్రతినిధులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ జోగారావు

రోడ్డు పనులు పరిశీలన

సోంపేట: సోంపేట మండలం పలాసపురం పంచాయతీ లక్కవరం హరిజన వీధి వెనుక వైపు పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ తడక జోగారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులు నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా చేపడుతున్నామన్నారు. ఈ పరిశీలనలో ఆయనతోపాటు ఎంపిటిసి పి.రామ్మూర్తి, కార్యదర్శి ప్రవీణ్, వైకుంఠరావు పాల్గొన్నారు.

వ్యక్తికి జైలు శిక్ష

పొందూరు: మండలం కింతలి గ్రామానికి చెందిన సింగూరు ప్రకాశరావుపై అదే గ్రామానికి చెందిన పైడి వెంకట సత్య రమేష్ కత్తితో దాడి చేయడంపై ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ పొందూరు జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి బి.జోత్స్న గురువారం తీర్పునిచ్చినట్లు ఎఎస్ఐ సువ్వారి రామచంద్రరావు తెలిపారు. 2020 ఆగస్టు 28న ప్రకాశరావుపై కత్తితో దాడి చేయడంతో పాటు ఆయన మెడలో ఉన్న తువ్వాలతో బిగించి ఊపిరాడకుండా చేయడంతో స్పృహ కోల్పోయాడు. దీనిపై ప్రకాశరావు తమ్ముడు సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. కోర్టులో నేరం రుజువు కావడంతో వెంకట సత్య రమేష్‌కు కోర్టు జైలు శిక్ష, జరీమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి రొక్కం శాంతి సంతోషి వాదనలు వినిపించారు.

కూలిన ఇంటి గోడ

తప్పిన ప్రమాదం

బూర్జ : మండలంలోని తోటవాడలో జల జీవన్ మిషన్ పనుల్లో భాగంగా గురువారం తృటిలో ప్రమాదం తప్పింది. ఇంటింటా కొళాయి పనుల్లో భాగంగా ప్రొక్లెయినర్‌తో తవ్వకాలు చేపట్టగా పైల సింహాచలం ఇంటిగోడ కూలిపోయింది. అయితే అదే సమయంలో ఆ ఇంటిలో బాబుతో పాటు కుటుంబసభ్యులు ఉన్నారు. ఒక్కసారిగా గోడ కూలిపోవడంతో స్థానికులు గమనించి ఇంటిలో ఉన్న కుటుంబసభ్యులను బయటకు తీసుకువచ్చారు. వెంటనే స్పందించడంతో పెను ప్రమాదమే తప్పిందని గ్రామస్తులు తెలిపారు. నిరుపేదైన సింహాచలంను ప్రభుత్వంతో పాటు కాంట్రాక్టర్ కూడా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజాశక్తి- రణస్థలం

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి, సంరక్షించాలనే సాంప్రదాయాన్ని పిల్లలకు బాల్యదశ నుంచే అలవాటు చేయాలని హరిత సమగ్ర గ్రామీణాభివృద్ధి సొసైటీ కన్వీనర్ ఆర్.హరిబాబు అన్నారు. గురువారం హరిత సొసైటీ కన్వీనర్ రొంగలి హరిబాబు, భవాని దంపతుల కుమార్తె లేఖ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక చినలెంక పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. భూతాపం బాగా పెరిగిపోయి, దేశంలో పలు నగరాల్లో పగటి ఉష్ణోగ్రతలు 56 డిగ్రీలు నమోదు కావడం జీవజాతి మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తుందని చిన లెంకపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమణారావు అన్నారు. పుట్టినరోజు సందర్భంగా ప్రకృతిని పరిరక్షించడానికి తద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించడానికి హరిత సొసైటీ చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో హరిత సొసైటీ సెక్రటరీ పి.తవిటినాయుడు, సభ్యులు, గ్రామ పెద్ద లంక రమణ తదితరులు పాల్గొన్నారు.

పలాస : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని

పలాస : మొక్కను నాటుతున్న రాజేంద్రకుమార్

కాపాడాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పండిత రాజేంద్రకుమార్ అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ముత్యాలమ్మ కోనేరు సభ్యులతో కలిసి గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్కులో నాటుతున్న మొక్కలను సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దాతలు సహాయం వల్ల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దడియాల నరసింహులు, కోశాధికారి లండ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్, బల్ల రాంబాబు, వాకర్స్ క్లబ్ సభ్యులు రాముపాత్రో, సిస్టు వసంతు, వెంగళ సూర్యప్రకాష్, ఐటిఐ రవి మాస్టర్, ఇప్పిలి చాణిక్య, బండారి బుజ్జి పాల్గొన్నారు.

విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- ఆమదాలవలస

సర్వేపల్లి రాధాకృష్ణ, విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ, తల్లికి వందనం అందరికీ వర్తింప జేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం సిఎం చంద్రబాబుకే సాధ్యమని మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతాసాగర్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కె.ఎ.రాములు అధ్యక్షతన విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లికి వందనం పథకాన్ని చదువుతున్న ప్రతి విద్యార్థికి వర్తింపజేయడం గొప్ప విషయమన్నారు. టిడిపి రాష్ట్ర లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ మాట్లాడుతూ గతేడాది ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలు అభినందనీయమన్నారు.

కిట్లును పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్

ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితంగా మంచి ఉత్తీర్ణత శాతం నమోదైందన్నారు. విద్యావేత్త సంజీవరావు పదో తరగతిలో మెరిసిన ముగ్గురు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు నగదు బహుమతులు ప్రకటించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఎడ్యుకేషన్ సబ్‌కమిటీ కన్వీనర్ గొంటి గిరిధర్, ఎస్ఎంసి చైర్మన్ చిగురుపల్లి సుశీల, స్టాఫ్ సెక్రటరీ పైడి రామస్వామి నాయుడు, చిట్టివలస సర్పంచ్ ప్రతినిధి గుజ్జల లక్ష్మణరావు, సిహెచ్ నరేష్, గందం వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండలంలోని తొగరాంలో కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పద్మనాభం

గ్రామాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలో శివారు పంచాయతీ బొడ్డబడలో నెలకున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు లోపింటి పద్మనాభం, దక్కత కామేశ్వరరావు స్పష్టం చేశారు. గ్రామంలో నూతన కార్యవర్గం అభినందన సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ సహకారంతో పంచాయతీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దక్కత ఢిల్లీరావు, సహదేవ్‌రెడ్డి, ఎం.సూర్యనారాయణ, ప్రకాష, గిన్ని బాలరాజు, మురళి, బాలరాజు, పంచనన బెహరా, రాజేంద్ర బెహరా, లిమ్మో బెహరా, నిరో బెహరా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా

గిరిజనులు అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

గిరిజనులు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా అన్నారు. మండలంలోని ముకుందపురం, సానిపాలెం గ్రామాల్లో జన జాతీయ గౌరవ దివాస్ వేడుకల్లో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజనులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఐటిడిఎ డిఇ సిమ్మన్న, హౌసింగ్ ఎఇ గణేష్‌కుమార్, ఎఒ దానకర్ణుడు, ఎపిఎం త్రినాథమ్మ, ఎపిఒ రవి, సర్పంచ్ సవర భాస్కరరావు, మజ్జి రామ్‌చందర్ పాల్గొన్నారు.

క్షణ క్షణం భయం

ప్రజాశక్తి- కవిటి

కవిటి మండలం బైరెడ్లపుట్టుగలోని ఉద్దానం తాగునీటి ట్యాంకు పైభాగంలో పూర్తిగా పాడై పెచ్చులు మీద పడుతున్నాయని దీంతో ఏ క్షణం ఏం ప్రమాదం సంభవిస్తుందోనని ట్యాంకు సమీపంలో నివసిస్తున్న బర్ల లక్ష్మి కుటుంబం ఆందోళన వ్యక్తం చేస్తోంది. తన భర్త వలస కూలీగా పనిచేస్తున్నాడని, ఇంట్లో ఇద్దరు పిల్లలు, పెద్దవిడతో తాను నివసిస్తున్నట్లు లక్ష్మి తేలింది. ఇటీవల వరుసగా పైనుంచి పెద్దపెద్ద పెచ్చులు ఊడి కిందపడ్డాయని ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ట్యాంకు గురించి సంబంధిత అధికారులకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేశామని, డిఇలు, ఎఇలు వచ్చి చూసి వెళ్లారే తప్పించి తమకు పరిష్కార మార్గం చూపించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా తమ కుటుంబ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని నివాస స్థలంలో ఉన్న పాడైన ట్యాంకు

పాడైన ట్యాంకు

తొలగించాలని లక్ష్మి కుటుంబ సభ్యులతో పాటు ట్యాంకు పరిసరాల్లో ఉన్న గ్రామస్తులు కోరుతున్నారు.

అభినందిస్తున్న విఒఎలు

విప్‌కు అభినందనలు

ఇచ్ఛాపురం: కొత్తగా నియమితులైన గ్రామ సంఘం మహిళా సభ్యులకు ప్రభుత్వం గౌరవ వేతనం మంజూరు చేసింది. దీంతో విఒఎలు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను గురువారం కలిసి అభినందించారు. మరింత ఉత్సాహంగా పనిచేసి ప్రాజెక్టుకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని విప్ సూచించారు. పేద మహిళలకు ప్రభుత్వం అందించే పథకాలను వేగవంతంగా చేరేలా కృషి చేయాలన్నారు.

ఘనంగా గిరిబాబు జన్మదినం

పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు 57వ జన్మదిన వేడుకలు గురువారం పలాసలోని ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రామారావుతో పాటు స్థానిక ఉద్యోగులు, అభిమానులు, కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు నడుమ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్, వైసిపి

సన్మానిస్తున్న వైసిపి నాయకులు

నాయకులు వల్లభ వైకుంఠరావు, కౌన్సిలర్లు దున్న నిర్మల సత్యం, సవర సోమేష్, పప్పల ప్రసాద్‌రెడ్డి, సనపల సింహాచలం, శార్వాన గీతారాణి పాల్గొన్నారు.